నగరంలో పాదచారులకు అవస్థలెన్నో..

-రోడ్ల నిడివితో పోల్చుకుంటే 10శాతం కూడాలేని ఫుట్‌పాత్‌లు
-మొత్తం రోడ్డు 9,013కి.మీ, అందులో బీటీ రోడ్లు 2,846కి.మీ
-సిసి రోడ్లు 6,167కి.మీ, ఫుట్‌పాత్‌లు 817కి.మీ
-ఉన్న ఫుట్‌పాత్‌లపై చాలాచోట్ల వ్యాపారాలు, వాహనాల పార్కింగ్
-రోడ్డు దాటాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే!
-బిజీ రోడ్లలో ప్రమాదాలు.. ఏటా పెరుగుతున్న మరణాలు

హైదరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త

గ్రేటర్ సిటీని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామంటున్న పాలకులు నగరం మధ్యలో ఫ్లైఓవర్లు, రోడ్ల విస్తరణ వంటి పనులపై దృష్టి పెడుతున్నా కాలినడకన వెళ్లే వారికి అవసరమైన మేరకు ఫుట్‌పాత్‌లు ఫుట్ ఓవర్ బ్రిడ్జీ (ఎఫ్‌ఓబీ)ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలు ప్రధాన రహదారుల్లో సాఫీగా కొద్ది దూరం కూడా నడవలేక.. ఒకవైపు నుంచి మరోవైపు రోడ్డు దాటలేక పాదచారులు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. చాలాచోట్ల ఫుట్‌పాత్‌లు లేక, ఉన్న ఫుట్‌పాత్‌లు చాలా ప్రాంతాల్లో ఆక్రమణకు గురికావడంతో పాదచారులు విధిలేని పరిస్థితుల్లో రోడ్లపైనే నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. కిక్కిరిసిన జంక్షన్ల వద్ద రోడ్డు దాటేందుకు ప్రయత్నించేవారు కూడా రయ్‌మంటూ దూసుకుపోయే వాహనాల మధ్య ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. కొన్ని చోట్ల ఎఫ్‌ఓబీలు ఉన్నా చాలాచోట్ల లిఫ్ట్‌ల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో నిరుపయోగంగా ఉంటున్నాయి. ఈ కారణంగా పాదచారులు ఎఫ్‌ఓబీలు ఉపయోగించకుండా ట్రాఫిక్ మధ్య లోనే రోడ్లు దాటేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. గత ఏడాది నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 123 మంది మృత్యువాత పడగా అనేకమంది గాయాలపాలవడం గమనార్హం. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం 9,018 కి.మీ పొడవైన రోడ్లు ఉండగా ఫుట్‌పాత్‌లు కేవలం 817 కి.మీకే పరిమితం కావడం పరిస్థితిని స్పష్టం చేస్తోంది.

10శాతం కూడాలేని ఫుట్‌పాత్‌లు..

జీహెచ్‌ఎంసీ పరిధిలో బీటీ, సీసీ ఇతరత్రా రోడ్లన్నీ కలిపి మొత్తం 9,013 కిలోమీటర్ల రహదారులుండగా, వాటిల్లో ఫుట్‌పాత్‌లు లేదా వాక్‌వేలు కలిపి కనీసం 10శాతం కూడాలేవు. ఉన్న ఫుట్‌పాత్‌లు దుకాణదారులు తమ అమ్మకపు సామాగ్రిని ఉంచడానికి వాహనం పార్కింగ్‌కు, టీకొట్లు, తోపుడుబండ్లు, ఇతరత్రా చిన్న వ్యాపారాల నిర్వహణకు పనికి వస్తున్నాయే తప్ప ప్రజలు నడవడానికి అనువుగా ఉండటం లేదు. ప్రభుత్వ సంస్థలు సైతం పబ్లిక్ టాయ్‌లెట్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, రూ.5 భోజన కేంద్రాలు వంటివి ఫుట్‌పాత్‌లపైనే ఏర్పాటు చేయడం గమనార్హం. కాగా కొందరు ఇసుక, ఇటుక, కంకర వంటి వాటిని సైతం ఫుట్‌పాత్‌లపైనే ఉంచి వ్యాపారాలు చేస్తున్నారు.

అన్ని రోడ్లకు ఫుట్‌పాతులుండాలి..

అన్ని రహదారుల వెంబడి ఫుట్‌పాత్‌లను నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలాగే ఇప్పటికే ఉన్న ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించి అవి ప్రజల నడిచేందుకు మాత్రమే ఉపయోగించేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. జీహెచ్‌ఎంసీ ఈవీడీఎం విభాగం ప్రారంభమైన తొలినాళ్లలో ఆరేళ్ల క్రితం రైట్ టూ వాక్ పేరిట 20వేలకు పైగా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించింది. చిన్నా చితక వ్యాపారులను వాటిపై నుంచి తరలించారు. తొలగింపు సమయంలో ఫుట్‌పాత్‌లు దెబ్బతిన్న ప్రాంతాల్లో కొత్తగా నిర్మిస్తామని పేర్కొన్నారు. కానీ కొత్తగా నిర్మించలేదు సరికదా.. కొన్నాళ్లకే ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో మళ్లీ వ్యాపారాలు వెలిశాయి.

ఫుట్‌పాత్‌లు ఉండాల్సింది ఇలా.. (మీటర్లలో..)

దుకాణాల ముందు..
3.5 - 4.5
బస్టాప్‌లు
3.00
వాణిజ్య ప్రాంతాల్లో..
4.00
ఇతర ప్రాంతాల్లో..
2.5

నగరంలో 0.00 మీటర్ల నుంచి 3 మీటర్ల లోపే ఉన్నాయి. ఎక్కువగా మీటరు నుంచి మీటరున్నర వరకే ఉన్నాయి.

నగరంలో పాదచారుల ప్రమాదాలు

	2019	2020	2021	2022
బ్లూ కలర్ ప్రమాదాలు	820	562	645	782
రెడ్ కలర్ మరణాలు	95	72	94	123
గ్రీన్ కలర్ క్షతగాత్రులు	672	456	468	568

(2023లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 123 మంది మృతి చెందారు)

ఫుట్‌పాత్‌ల పరిస్థితి అలా ఉంచితే.. ఒకవైపు నుంచి మరోవైపు రోడ్డు దాటి వెళ్లాలంటే పట్టపగలే చుక్కలు కనిపిస్తాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా బిజీ రోడ్లలో ఆగకుండా దూసుకొచ్చే వాహనాలతో ఒక్క అడుగు ముందుకు వేయడం కూడా కష్టంగా ఉంటుంది. బిక్కుబిక్కుమంటూ వచ్చే వాహనాల వైపు చేతిని అడ్డంగా పెడుతూ బతుకుజీవుడా అనుకుంటూ రోడ్డు దాటుతున్నవారు నిత్యం కనిపిస్తుంటారు. ఇక గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చినవారి పరిస్థితి చెప్పనక్కరలేదు. ఎవరో ఒకరు తోడులేందే వారు రోడ్డు దాటలేని పరిస్థితి ఉంటోంది. పాదచారులు రోడ్డు దాటేందుకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు, పెలికాన్ సిగ్నల్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కోట్ల రూపాయలు ఖర్చవడం తప్ప అవి ప్రజలకు ఉపయోగపడటంలేదు. నగరంలో ఉన్న అనేక ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు నిర్వహణ లోపంతో నిరుపయోగంగా ఉంటున్నాయి. పాదచారుల నిర్లక్ష్యం కూడా ఇందుకు కొంత తోడవుతోంది. చాలాచోట్ల లిఫ్ట్‌లు పని చేయడం లేదు. కొన్నిచోట్ల పనిచేస్తున్నా పాదచారులు వాటిని ఉపయోగించడంలేదు.

హైదరాబాద్ వార్త

అరగంటగా ఎక్కడికక్కడ నిలిచిపోయిన మెట్రో రైళ్లు

హైదరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక లోపం ఏర్పడింది. అరగంట పాటు మెట్రో రైళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సాంకేతిక లోపమే కారణంగా రైల్లు నిలిచినట్లు అధికారులు పేర్కొన్నారు. దాదాపు అరగంట పాటు మెట్రో రైళ్లు స్తంభించాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం ఉదయం సమయంలో ఆఫీసులకు, విద్యాసంస్థలకు, అత్యవసర పనులకు వెళ్లేందుకు మెట్రో ఎక్కిన వారు రైళ్లు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాగోల్ - రాయదుర్గం, ఎల్బీనగర్ - మియాపూర్ మార్గంలో రైళ్లు సాంకేతిక సమస్యలతో నిలిచిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలుమార్గాల్లో ఆలస్యంగా నడుతుస్తున్నట్లు సమాచారం. విద్యుత్ ఫీచర్ ఛానల్‌లోసాంకేతిక సమస్య ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సాంకేతిక లోపాన్ని సరిదిద్దామని మెట్రో అధికారులు వివరించారు. మరో వైపు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండడంతో పలు స్టేషన్ల వద్ద ప్రయాణికులు బారులు తీరారు. ప్రయాణికుల రద్దీతో అమీర్‌పేట జంక్షన్

స్టేషన్‌లో ప్లాట్ ఫామ్

కిటకిటలాడింది. రైలు కోసం వేచి చూస్తుండటంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలంటూ మెట్రో అధికారులు విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ ఫీడర్‌లో సమస్య..

విద్యుత్ ఫీడర్ ఛానల్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు మెట్రో సిబ్బంది తెలిపారు. కొద్ది సమయం పాటు తక్కువ వేగంతో మెట్రో రైళ్లను నడిపారు. ఎల్బీనగర్ మియాపూర్ మార్గంలో మెట్రో రైళ్ల ఆలస్యం కారణంగా ప్రతి మెట్రో స్టేషన్ వద్ద కూడా రద్దీ పెరిగి ప్రయాణికులు అసౌర్యానికి గురయ్యారు. దాదాపు అరగంట పాటు ఈ అసౌకర్యం, సాంకేతిక సమస్య ప్రభావం కనిపించింది. మెట్రో సిబ్బంది అనౌన్స్‌మెంట్ ఇస్తూ ప్రియమైన ప్రయాణీకులారా సాంకేతిక లోపం కారణంగా ఈ ఉదయం బ్లూ లైన్‌లో నడిచే రైళ్లలో స్వల్ప ఆలస్యమైందని..ఇప్పుడు సర్వీసులు పునరుద్ధరించబడ్డాయని వెల్లడించారు. మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం..మీ సహకారానికి ధన్యవాదాలు అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. అరగంట తర్వాత సమస్యను పరిష్కరించడంతో యథావిధిగా మెట్రో రైళ్లు నడిచాయి. మెట్రోకు ప్రజల నుంచి మంచి ఆదరణ దక్కుతోంది. రోజు రోజుకు ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. గతంలో 50 కోట్ల మంది ప్రయాణించి మైలురాయిని మెట్రో చేరుకుందని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

-ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా దరఖాస్తులను పరిష్కరించండి
-జిల్లా రెవెన్యూ సమీక్ష సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

హైదరాబాద్, నవంబరు 4,ప్రభాతవార్త:

జిల్లాలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి నివాస, మరణ ధ్రువీకరణ పత్రాలు సత్వరమే అందించాలని అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం ఉండరాదని అలాంటి వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్, సికింద్రాబాద్ రెవెన్యూ డివిజన్ల వారీగా రెవెన్యూ అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే సికింద్రాబాద్ పరిధిలోని జామున నగర్, తార్నాక లలో అర్హులైన పేదలకు ఇండ్లు అందించే దిశగా రెండు పడకల ఇండ్ల పట్టాలను సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలోని రెండు పడకల గదుల ఇండ్లతో పాటు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ దరఖాస్తులను, రెవెన్యూ అంశాల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా సంబంధిత తహసీల్దార్‌లతో పెండింగ్ రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ముకుంద రెడ్డి డిఆర్‌ఓ వెంకటాచారి, ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరామ్, తహసీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చడాన్ని సమాజం బాధ్యతగా భావించాలి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

పాఠశాలకు అందజేసిన ఫర్నిచర్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు

సికింద్రాబాద్, నవంబర్ 4 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలే దేశానికి పట్టుగొమ్మలని, రానున్న రోజుల్లో వాటిని మరింత పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సికింద్రాబాద్ అసెంబ్లీ సీతాఫల్‌మండి డివిజన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలలో ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీడీఎల్ వారి సహకారంతో టాయిలెట్ క్లీనింగ్ మిషన్స్, ఫర్నిచర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్‌లలో ఉన్నత విద్య అభ్యసించిన వారే టీచర్స్‌గా ఉంటారని చెప్పారు. దేశంలో అధికశాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుంటున్నారని, సమాజం అంతా ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చేలా బాధ్యత తీసుకోవాలన్నారు. వివిధ స్కూళ్లలో విద్యార్థులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం గురించి, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాల్సిన అవసర ఉందన్నారు. స్వచ్ఛ భారత్ కారణంగానే అనేక మంది ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో ల్యాబ్స్, ఫర్నిచర్‌తో పాటు పరిశుభ్రత దృష్ట్యా హైప్రెషర్ టాయిలెట్ క్లీనింగ్ మిషన్‌లను అందజేయడం జరుగుతోందన్నారు. నవంబర్ 8న జరగనున్న దిశమీటింగ్‌లో హైదరాబాద్ నగర అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలపై అధికారులతో చర్చిస్తానన్నారు. సీతాఫల్‌మండి హైస్కూల్ కొత్త బిల్డింగ్ నిర్మాణంతో పాటు అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో విద్యావ్యవస్థ మెరుగుపర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

అలాగే ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతనిచ్చే విధంగా ప్రోత్సహించేలా మాతృ భాషను రక్షించుకునేలా విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. హై స్కూల్స్‌లో కూడా వివిధ రకాల ఒకేషనల్ కోర్సులను తీసుకువచ్చేలా నూతన విద్యావిధానాన్ని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి : మేయర్

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ తదితరులు

హైదరాబాద్, నవంబరు 4,ప్రభాతవార్త:

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మేయర్ జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులతో కలిసి విజ్ఞప్తులను స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆయా అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలన్నారు. పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలు తెలుపుతూ లిఖిత పూర్వకంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 విన్నపాలు రాగా అందులో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 19 ఫిర్యాదులు, ఈ.ఎన్.సి విభాగానికి3, ట్యాక్స్ సెక్షన్, యు.బి.డి, శానిటేషన్ విభాగాలకు 2 చొప్పున, సి.ఎం అండ్ హెచ్.ఓ, ఎలక్ట్రికల్, ఎల్.డబ్ల్యు.ఎస్, వెటర్నరీ, హెచ్.ఎం. డబ్ల్యు.ఎస్.ఎస్.బి, ఎల్.ఏ.ఓ, ఐటీ విభాగాలకు ఒకొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, రఘు ప్రసాద్, నళిని పద్మావతి, సత్యనారాయణ, యాదగిరి రావు, గీత రాధిక, పంకజ, సరోజ, యుబిడి డైరెక్టర్ శ్రీనివాస్, అడిషనల్ సిసిపి గంగాధర్, ఏసిపి సుదర్శన్, సి ఈ భాస్కర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డిజిఎం సాయి రమణ, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఎస్ఈ కృష్ణ రావు, ఈఈ పి వి రమణ, రాజేశ్వర్ రావు, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, జేసి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆంక్షల మధ్య ప్రజావాణి కార్యక్రమం..

జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆంక్షల మధ్య ప్రజావాణి కార్యక్రమం జరగుతుంది. గవారం ప్రజావాణిలో రామ్‌నగర్‌కు చెందిన అనిల్‌కుమార్ అనేవ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో ఈవారం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫస్ట్‌ఫ్లోర్‌లోని లాన్‌లో టెంట్ ఏర్పాటు చేసి అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను చెక్‌చేసి వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు తీసుకుని వారికి టోకెన్ ఇచ్చిన తర్వాతే ప్రజావాణికి అనుమతించారు.

హైడ్రాకు అన్ని శాఖల సహకారం అవసరం

-అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయి
-పర్యావరణ వేత్త ప్రొ. పురుషోత్తమ్ రెడ్డి

సమావేశంలో మాట్లాడున్న ప్రొ.పురుషోత్తంరెడ్డి, కమిషనర్ రంగనాథ్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:

హైడ్రాకు అన్నిశాఖల సహకారం అవసరమని పీసీబీ, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, ఇరిగేషన్, రెవెన్యూ ఇలా ప్రభుత్వ శాఖలన్నీ సహకరించినప్పుడు హైడ్రా ,ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోవడం సులభం అవుతుంది. ప్రముఖ పర్యావరన వేత్త ప్రొఫెసర్ కె.పరురుషోత్తంరెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో గొలుసుకట్టు చెరువులు, కాలువల పరిరక్షణ, పునరుద్ధరణకు తక్కువ ఖర్చుతో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా హైడ్రా వచ్చిన తర్వాత.. చెరువులేంటి.. బఫర్ జోన్ ఏంటి, క్యాచ్‌మెంట్ ఏరియా అంటే ఏంటి..ఇంటి స్థలం,ఇల్లు కొనాలంటే.. అది ప్రభుత్వ భూమినా.. చెరువు గర్భంలో ఉందా అనేది సామాన్యులు కూడా తెలుసుకుంటున్నారన్నారు. తెలంగాణలో అర్బనైజేషన్ వేగంగా అవుతోందని ఇలాంటి తరుణంలో పట్టణాలు ఎలా ఉండాలి, పర్యావరణాన్ని కాపాడడం ఎలా.. పీసీబీ ఎలా పని చేయాలి ఇలా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఒక పట్టణ విధానాన్ని రూపొందించాలన్నారు. స్పష్టమైన విధానాలు, కచ్చితంగా చట్టాల అమలు జరిగినప్పుడే భవిష్యత్ తరాలకు పర్యావరణంతో కూడిన మెరుగైన జీవనాన్ని అందించగలమన్నారు. నగర ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించే క్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి హైడ్రాకు అప్పగించిన టాస్కునుహైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలను తెలిపారు. చెరువుకు నీరు ఎలా వస్తోంది.. ఆ చెరువు నిండిన తర్వాత నీరు ఎటు వెళ్లాలి అనే అంశాలను పరిగణనలోకి తీసుకుంటే నగరంలో వర్షాకాలం వరదలు, ఎండాకాలం భూగర్భ జలాలు అడుగంటడం ఉండదని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. జహీరాబాద్ దగ్గరలోని కొహిర్ మండలం గొట్టిగారిపల్లెలో చెరువులను పరిరక్షించుకునే విధానం బాగా జరిగిందని ఎలాంటి నీటి వనరులు లేని గ్రామంలో ఇప్పుడు మూడు పంటలు పండిస్తున్నారన్నారు. హైడ్రా ఆధ్వర్యంలో జీహెచ్ ఎంసీ, పీసీబీ, ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలతో పాటు.. పర్యావరణ ప్రేమికులు, నగర అభివృద్ధిన ఆకాంక్షిన యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి.. చెరువులు, కాలువలు, పర్యావరణ పరిరక్షణలో నగర ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు.

హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ

-ది మజ్లిస్ కల్చర్, కాలిఫోర్నియా బర్రిట్టో హోటళ్లకు జరిమానా
-అపరిశుభ్రత,కల్తీ పదార్థాలు వాడితే చర్యలు
-ఫుడ్ సేఫ్టీ అధికారుల హెచ్చరిక

అత్తాపూర్ నవంబరు4,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ ఉప్పరపల్లిలో ఉన్న ది మజ్లిస్ కల్చర్ మరియు కాలిఫోర్నియా బర్రిట్టో హోటల్లో సోమవారం ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మజ్లిస్ కల్చర్ హోటల్ ఎక్స్‌పయిరీ అయిన ప్రదార్థాలు,పాడైన ఆహారం కిచెన్ లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా కాలిఫోర్నియా బర్రిట్టో రెస్టారెంట్లో జిల్లాపురుగులు సంచరించడం గమనించారు. ఆహార పదార్థాలను సీజ్ చేసి జరిమానా విధించారు. పరీక్షల నిమిత్తం ఆహార పదార్థాల శాంపిల్స్‌ను అధికారులు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ... నిబంధలకు విరుద్ధంగా కల్తీ పదార్థాలను వాడితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలం చెల్లిన సరుకులను వాడడం కానీ హోటల్లో అపరిశుభ్రత పాటిస్తే హోటళ్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

సదర్ ఉత్సవాల్లో దొంగల చేతివాటం

భారీగా సెల్‌ఫోన్లు చోరీ

హైదరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త : సదర్ ఉత్సవాలను వీక్షించేందుకు వచ్చిన పలువురి సెల్ ఫోన్లు చోరీకి గురైన సంఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డీఐ నాగార్జున తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి నారాయణ గూడలోని వైఎంసీఏ చౌరస్తాలో జరిగిన సదరు ఉత్సవాలను వీక్షించేందుకు అధిక సంఖ్యల్లో ప్రజలు తరలించారు. దున్న పోతుల విన్యాసాలను మైమరిచి చూస్తుండగా ఇదే అదునుగా భావించి, జనం రద్దీగా ఉన్న ప్రాంతాలలో దుండగులు 22 సెల్‌ఫోన్లను తస్కరించుకుని పారిపోయారు. బాధితులు జేబులో పెట్టుకున్న సెల్‌ఫోన్లు కన్పించక పోవడంతో ఆందోళన చెంది చోరీకి గురైనట్లు గుర్తించి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితులను పట్టుకునేందుకు సదరు ఉత్సవాల ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజీలను పరిశీలిస్తూ గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఐ నాగార్జున తెలిపారు.

కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా సికింద్రాబాద్ బోలక్‌పూర్ ప్రాంతంలోని భవాని శంకర్ దేవాలయంలో దిపాలంకరణ చేసిన భక్తులు

న్యాయవాదులంతా పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేద్దాం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

ముషీరాబాద్, నవంబర్ 4, (ప్రభాతవార్త): ఈనెల 16వ తేదీ జరగనున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్), గ్రేటర్ హైదరాబాద్ ఏడవ కాన్ఫరెన్స్‌కు న్యాయవాదులంతా హాజరై విజయవంతం చేద్దామని ఐఏఎల్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు కే.వి.ఎల్, తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వారు ఐఏఎల్ గ్రేటర్ హైదరాబాద్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని ఏఐటీ ఎస్ఓ మీటింగ్ హాల్‌లో జరగనున్న సెమినార్‌కు సంబంధించిన గోడప్రతులను న్యాయవాదులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16వ తేదీ జరగబోయే సెమినార్‌లో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం తదితర అంశాలపై చర్చలు జరుగుతాయి కాబట్టి న్యాయవాదులంతా అధిక సంఖ్యలో ఈ సెమినార్‌లో పాల్గొనాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయవాదులు జయశ్రీనివాస్, కుమార్‌గౌడ్, వీరబాబు, నాగేశ్వర్‌రావు, లక్ష్మయ్య, అనిల్, మంత్రి రవీందర్‌రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సదర్ ఉత్సవాలకు రాష్ట్ర పండుగ హోదా కల్పించడం పట్ల హర్షం

బేగంబజార్, నవంబర్ 4(ప్రభాతవార్త): ఇటీవల దీపావళి పండుగ మరుసటి రోజు జంటనగరాలల్లో యాదవులుకులస్థులు సంప్రదాయ పరంగా నిర్వహించే సదర్ ఉత్సవాలను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిరాష్ట్ర పండుగగా హోదా కల్పించడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం (జాంబాగ్) ట్రస్టు సభ్యులుఉస్కెల కిషన్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిభించేలా యాదవులు ధూమ్ దామ్‌గా సదర్ సమ్మేళనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్ర పండుగ హోదా కల్పించేందుకు పెద్దన్న పాత్ర పోషించిన మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌లకు, గ్రేటర్‌హైదరాబాద్ యాదవ సంఘం (జాంబాగ్), చైర్మన్ నంద కిషోర్ యాదవ్, అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్, మనీష్‌యాదవ్, శైలేందర్‌యాదవ్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో వైభవంగా సిక్కుల ఊరేగింపు

చార్మినార్ పరిసర ప్రాంతాలు మీదుగా సిక్కుల ఊరేగింపు

చార్మినార్, నవంబరు 4 ప్రభాతవార్త : చార్‌మహల్ గురుద్వారా ప్రబంధక్ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్ పాతనగరంలో అత్యంత వైభవంగా సిక్కుల ఊరేగింపు జరిగింది. ప్రతీ సంవత్సరం దీపావళీ పండుగ తర్వాత చార్‌మహల్ గురుద్వారా ప్రబంధక్ కమిటి ఊరేగింపు నిర్వహిస్తోంది, ఈ నేపథ్యంలోనే పాతబస్తీ ప్రభుత్వ సిటీ కళాశాల సమీపంలో ఉన్న కులీకుతుబ్‌షా స్టేడియంలో ఆదివారం చార్‌మహల్ గురుద్వారా ప్రబంధక్ కమిటి ఆధ్వర్యంలో నగర కీర్తన కార్యక్రమం జరిగింది. వేలాది మంది సిక్కు మతస్థులు కుడా స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం రాత్రి పాతబస్తీ కుడా స్టేడియం నుంచి ప్రారంభమైన ఊరేగింపు సిటీ కళాశాల, హైకోర్టు రహదారి, మదీనా, ఫత్తర్‌గట్టి, గుల్జారాహౌస్, చార్మినార్, లాడ్‌బజార్, ముర్గీ చౌక్, కసారట్ట, మూసాబౌలి చౌరస్తా ప్రాంతాలు మీదుగా తిరిగి చార్‌మహల్‌లోని గురుద్వారాకు చేరుకుంది. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది సిక్కు మతస్థులు ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా పాతబస్తీలో చార్మినార్, హుస్సేనీఆలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఫుట్‌పాత్‌పై వెలసిన డబ్బాలను తొలగించిన జీహెచ్ఎంసీ అధికారులు

ఫుట్‌పాత్‌పై డబ్బాలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

తార్నాక, నవంబర్ 4 ప్రభాతవార్త: తార్నాక జంక్షను ఓపెన్ చేసే క్రమంలో భాగంగా సోమవారం సికింద్రాబాద్ సర్కిల్ జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఫుట్‌పాత్‌పై వెలసిన డబ్బాలను తొలగించారు. తార్నాక చౌరస్తా నుంచి లాలాపేట్ వరకు ఫుట్‌పాత్‌ను ఆక్రమించి డబ్బాల్లో చిరు వ్యాపారాలు చేస్తున్న డబ్బాలను తొలగించారు. పాదాచారులకు వెళ్లేందుకు ఇబ్బందులు కల్గిస్తున్న డబ్బాలను తొలగించినట్లు అధికారులు తెలిపారు. తిరిగి డబ్బాలను ఏర్పాటు చేస్తే మళ్లి తొలగిస్తామని డీసీ హెచ్చరించారు. డీపీసీ సుభాష్ రావు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, టిపీఎస్ అశ్రఫ్, హెల్త్ ఆఫీసర్ వెంకటేష్, చైన్‌మెన్లు ఆంజయ్య, నాగయ్య, చందు, రాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. మరో వైపు తార్నాక సెయింట్ ఆన్స్ ఎదురుగా ఉన్న రోడ్డు విజయపురికాలనీలో రోడ్డుకు ఇరువైపుల ఫుట్‌పాత్‌లపై వెలసిన డబ్బాలను కూడా తొలగించబోతున్నట్లు డీసీ పేర్కొన్నారు.

సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలి : డిసి



అత్తాపూర్ నవంబరు4, ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను పక్కాగా నిర్వహించి విజయవంతం చేయాలని డిసి రవికుమార్, ఎంఈఓ శంకర్ లు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఇంటింటి సమగ్ర సర్వేపై ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుండి ప్రారంభమయ్యే కుల సర్వేనను పకడ్బందీగా చేపట్టి విజయవంతం చేయాలని పలు సూచన చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాస్టర్ ట్రైనర్లు, పాల్గొన్నారు.

నార్సింగి సహకార సంఘం చైర్మన్ ఎంపికైన టీ.కృష్ణను అభినందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దృశ్యం

బాలసాహిత్యానికి చొక్కాపు పత్తిపాక విశేషసేవలు : ప్రొఫెసర్ మృణాళిని

పురస్కార గ్రహీతలతో మృణాళిని, దాసరి, వేణుగోపాల్, అనసూయ, రామకృష్ణ తదితర అతిథులు

రవీంద్రభారతి, నవంబరు 4 (ప్రభాతవార్త): బాల సాహిత్య రంగానికి విశేష సేవలను అందించిన చొక్కాపు వెంకటరమణ, డా. పత్తిపాక మోహన్‌లకు మాచిరాజు సీతారామయ్య, రత్నకుమారి దంపతుల స్మారక బాల సాహిత్య పురస్కారం ఇవ్వడం ఎంతో సబబుగా ఉందన్న కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ ఆచార్య మృణాళిని వీరిద్దరికీ కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కారాలు లభించడం గర్వకారణమన్నారు. మాచిరాజు బాలసాహిత్య పీఠం, బాల సాహిత్య పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. దాసరి వెంకటరమణ అధ్యక్షతన కథల వందనమాను మాచిరాజు కామేశ్వరరావు తన తల్లిదండ్రుల స్మారకార్థం ఏర్పాటుచేసిన పురస్కార ప్రదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మృణాళిని ఆత్మీయ అతిథులు డా. నాగసూరి వేణుగోపాల్, కన్నెగంటి అనసూయ, పైడిమర్రి రామకృష్ణ, సమ్మెట ఉమాదేవి, జొన్నలగడ్డ శ్యామల, చెకుముకి రాజా, డా. చెరుకుపల్లి హారిక తదితర బాలసాహితీవేత్తలతో కలిసి డా. పత్తిపాక మోహన్, చొక్కాపు వెంకటరమణలను ఘనంగా సత్కరించి మాచిరాజు సీతారామయ్య, రత్నకుమారి దంపతుల స్మారక బాలసాహిత్య పురస్కారం-2024ను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. అనంతరం మాచిరాజు బాలసాహితీపీఠం నిర్వహించిన బడిపిల్లల కథల పోటీ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 4,ప్రభాతవార్త:
ప్రజలకు మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, సౌకర్యాల కల్పనకు తనవంతు చొరువ తీసుకుంటానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి బస్తీ బాట పేరిట సోమవారం అంబర్‌పేట్ నియోజకవర్గంలో అధికార యంత్రంగంతో కలిసి పర్యటించారు. నియోజకవర్గంలోని అంబర్పేట్ డివిజన్ ప్రేమ్‌నగర్, చెన్నారెడ్డి నగర్, బాగ్ ఆంబర్పేటలోని తూరాబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలతో మమేకం అవుతు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇల్లు, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, తాగునీటి సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకవచ్చారు. ప్రజా సమస్యలు విన్న కేంద్రమంత్రి అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ

అంబర్‌పేట్‌లో పర్యటిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గౌతమ్‌రావు, కృష్ణయాదవ్ తదితరులు

కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్, కార్పోరేటర్లు కన్నె ఉమా రమేశ్యాదవ్, అమృత, నాయకులు భూషన్‌చారి, చుక్క జగన్ తదితరులు పాల్గొన్నారు

యువనేతకు ఘనంగా స్వాగతం పలకాలి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

-పెద్దఎత్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపు

అత్తాపూర్ నవంబరు4, ప్రభాతవార్త :
నగరంలో కులగణపై ఏర్పాటు చేసిన సమావేశానికి వస్తున్న యువతనేత రాహుల్ గాంధీ ఘన స్వాగతం పలికేందుకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ ఎత్తున్న తరలివెళ్లాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.... యువనేత రాహుల్ గాంధీ గారు రాష్ట్రంలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే ప్రారంభించుటకు విచ్చేస్తున్నారు. కాబట్టి మన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ పెద్దఎత్తున బేగంపేట్ ఎయిర్ పోర్టుకు తరలివెళ్లి యువ నాయకుడికి స్వాగతం పలకాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేయడం చాల సంతోషంగా ఉందని బిసి వర్గం ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. కుల గణనలో ఎలాంటి అంశాలు

ఉండాలో సూచించడం కోసం ఈ పర్యటన దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో కుల గణన జరిగితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పెద్దఎత్తున స్వాగతం పలికేందుకు తరలివెళ్లి విజయంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షులు, శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, నార్సింగ్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రాము కవిత్వం చదివితే దేవులపల్లి కృష్ణశాస్త్రి కవిత్వం చదివినట్లే

-తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి

చిక్కడపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త:
ప్రసిద్ద కవి ఎం.కె.రాము కవిత్వం చదివితే దేవులపల్లి కృష్ణశాస్త్రి కవిత్వం చదివినట్లే ఉంటుందని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ప్రసిద్ద కవి డాక్టర్ ఎంకె.రాము రచించిన 'మధురోహాలు' కవితా సంపుటిపై చర్చాగోష్ఠి ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి నిర్వాహకులు జె.నరసింహారావు నిర్వహణలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. సాహితీవేత్త డాక్టర్ టి.గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ ప్రఖ్యాత సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వర్‌రావు ద్వారా ప్రశంసలు అందుకున్న ఏకైక లలితగీత కర్త ఎంకె. రాము అని అన్నారు. ఎంకె.రాము సంస్థ నిర్వాహణలో గంభీరంగా, ఉదాత్తంగా ఉంటారన్నారు. ప్రపంచంలో ఎవరూ చేయని విధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా పంచసహస్రావధాన్ని నిర్వహించి నాటి ప్రధానమంత్రి పీవీ.నరసింహారావు నుంచి ప్రశంసలు అందుకున్న గొప్ప వ్యక్తి ఎం.కె.రాము అని అన్నారు. డాక్టర్ ఎంకె.రాము రచించిన 'మధురోహాలు' కవితలు పిహెచ్‌డి చేసే వారికి కరదీపికగా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రాము లలిత గీతాలలో లయ, ప్రాసతో కూడి ఉంటాయని అన్నారు. రాము కవిత్వంలో సాదుత్వం, పాడుకునే వేసులు బాటు ఉంటుందన్నారు. మదురోహాలు కవితా సంపుటిలో ల యాత్మక

జ్యోతిని వెలిగిస్తున్న తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి

ను సాహితీ పరిశోధకులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆచార్య టి.గౌరీశంకర్ మాట్లాడుతూ రాము ఆధునిక లలిత గీతకారుల్లో ప్రముఖులు అని అన్నారు. పాట లయ తెలిసిన వారికి పాట రాయటం సులువై పోతుందన్నారు. మధురమైన వ్యూహాలతో విఖ్యాతులు అక్కినేని, ఎన్‌టిఆర్, సినారెలతో పాటు అమ్మ గురించి అద్భుతంగా ఏ గుడిలో అమ్మ అయినా నా అమ్మకు సరికాదు అని చెప్పటం గొప్ప భావన అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రచయిత సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, నేటినిజం పత్రిక సంపాదకులు బైస దేవదాస్, ఆదాయపన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ నరసింహప్ప సంపుటిని సమీక్షించగా తొలుత కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.

సాలార్‌జంగ్ మ్యూజియంలో ఆదియోగి శివ టెక్స్‌టైల్స్ పెయింటింగ్స్ ఎగ్జిబిషన్

-ప్రారంభించిన రీజినల్ ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిటాలి మధుమిత

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజినల్ ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిటాలి మధుమిత

చార్మినార్, నవంబరు 4 ప్రభాతవార్త : సాలార్‌జంగ్ మ్యూజియంలో సాలార్‌జంగ్ మ్యూజియం, ఢిల్లీకి చెందిన ఆర్టిస్ట్, కవియిత్రి సంగీతా గుప్తాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్స్ పెయింటింగ్స్ ఆదియోగి శివ ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజినల్ ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిటాలి మధుమిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాలార్‌జంగ్ మ్యూజియంలో నెలకొల్పిన ప్రత్యేక ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉందని తెలిపారు. ఎగ్జిబిషను ప్రారంభించిన అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజినల్ ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిటాలి మధుమిత ప్రదర్శనలోని టెక్స్‌టైల్స్ పెయింటింగ్స్‌ను తిలకించారు. ఢిల్లీకి చెందిన ఆర్టిస్ట్ సంగీత గుప్త మాట్లాడుతూ దేశంలోని పలు మ్యూజియంలలో ఆదియోగి శివ టెక్స్‌టైల్స్ పెయింటింగ్స్ ఎగ్జిబిషన్‌లను ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం కీపర్ డాక్టర్ కుసుం, కీపర్ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా ఆదియోగి శివ ఎగ్జిబిషన్‌లో పరమ శివునికి సంబంధించిన దాదాపు నలభై పెయింటింగ్స్ ఉన్నాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, నవంబర్ 4, ప్రభాతవార్త
33/11కేవీ వికాస్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ వోల్వో ఫీడర్‌లో నేడు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు సాయి అనురాగ్ కాలనీ, కౌసల్య కాలనీ, కావ్య కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

పోలియోను నివారించడానికి అప్రమత్తంగా ఉండాలి

- ప్రముఖ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ శ్రీకాంత్

చిక్కడపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త: దేశంలో మేఘాలయలో ఇటీవల బయటపడిన పోలియోకేసు నేపథ్యంలో పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలా అవసరమని ప్రముఖ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ శ్రీకాంత్ల అభిప్రాయపడ్డారు. పోలియో ఒక తీవ్రమైన వైరల్ అంటువ్యాధి అని, ప్రధానంగా ఐదేళ్ళలోపు పిల్లలను ప్రభావితం చేస్తుందని, ఇది కోలుకోలేని పక్షవాతం, కొన్ని సందర్భాలలో మరణానికి దారి తీస్తుందన్నారు. ప్రపంచ పోలియోదినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన సభలో డాక్టర్ శ్రీకాంత్ ప్రసంగించారు. దశాబ్దాలుగా పురోగతి ఉన్నా, ఈ వ్యాధి ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మాత్రం మిగిలిపోయిందని అన్నారు. పోలియో రహిత దేశంగా తిరిగి రాకుండా నివారించడానికి అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి బిడ్డకు టీకా వేయడానికి ప్రజా అవగాహన కీలకం అని, రొటీన్ ఇమ్యునైజేషన్ ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వల్ల పోలియో నుంచి బలమైన రక్షణ ఏర్పడుతుందని, ఇండియన్ అకాడమి ఆఫ్ పీడియాట్రిక్స్ అడ్వైజరీకమిటీ ఆన్ వ్యాక్సీన్స్ అండ్ ఇమ్యునైజేషన్స్ ప్రాక్టీసెస్(ఐఏపిఏసివిఐపి) సిఫార్సు చేసిన టీకా షెడ్యూల్‌ను ఖచ్చితంగా అనుసరించాలన్నారు. ఇందులో నోటి ద్వారా పోలియో వ్యాక్సిన్(ఓపీవీ), ఆరు, పది, పద్నాలుగు వారాలలో నిష్క్రియాత్మక పోలియో వ్యాక్సిన్(ఐపీవీ) పదహారు నుంచి పద్దెనిమిది నెలలో, తిరిగి నాలుగు నుంచి ఆరు సంవత్సరాలలు బూస్టర్‌లు వేయించాలన్నారు.

క్రీడాకారుడు జానకి రామ్ మృతి పట్ల సంతాపం

యాకుత్‌పుర, నవంబరు 4 ప్రభాతవార్త :
పాతబస్తీకి చెందిన ప్రముఖ క్రీడాకారుడు, గౌలిపుర భారత మాత మందిరం సలహాదారులు పి.జానకిరామ్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. క్రీడాకారుడు జానకి రామ్ మృతి పాతనగర ప్రజలకు, క్రీడాకారులకు తీరని లోటని ఆయన తెలియజేశారు.

నేడు చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

సికింద్రాబాద్, నవంబర్ 4 ప్రభాతవార్త:
చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ (జేఏసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్‌ఖాన్ కోరారు. ఈ సందర్భంగా జరిగే మహాధర్నాలో ప్రతీ ఆటోడ్రైవర్ విధిగా పాల్గొనాలని సూచించారు. నగరంలో ఇలాంటి కార్యక్రమాలకు నిషేదం ఉన్నప్పటికి పోలీసు ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్నట్లు ఉమర్‌ఖాన్, నగర సహాయ కార్యదర్శి లతీఫ్‌లు తెలిపారు.

ఒయు యూజీసీ డీన్‌గా ప్రొ.లావణ్య

తార్నాక, నవంబర్ 4 ప్రభాతవార్త:
ఒ.యూ చరిత్ర విభాగం ప్రొ.బి.లావణ్య డీన్ డెవలప్‌మెంట్ అండ్ యూజీసీ డీన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఒ.యూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం నియామకపు పత్రాన్ని అందజేశారు.

ప్రొ.బి.లావణ్యకు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న వీసీ ప్రొ.కుమార్ మొలుగారం

తెలుగు విశ్వవిద్యాలయ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ విద్యార్థుల వార్షిక పరీక్షలు

నాంపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, దూరవిద్యా కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న పీజి డిప్లొమా జ్యోతిర్వాస్తు, టెలివిజన్ జర్నలిజం, డిప్లొమా లలిత సంగీతం మొదటి, రెండవ; డిప్లొమా సినిమా రచన, డిప్లొమా జ్యోతిషం, ఆధునిక తెలుగు (సిసిఎంటి), సర్టిఫికెట్ జ్యోతిషం, సంగీత విశారద మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ, ఆరవ సంవత్సరం కోర్సులకు సంబంధించి రెగ్యులర్, బ్యాక్‌లాగ్ విద్యార్థులకు 2024 వార్షిక పరీక్షలు తేది : 06-11-2024 నుండి 12-11-2024 వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని డైరెక్టర్ తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయ పలు కోర్సులకు తక్షణ ప్రవేశాలు

నాంపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024।25 విద్యాసంవత్సరానికిగాను వివిధథ కోర్సులకు ప్రవేశ ప్రక్రియ చేపట్టడం జరిగిందని పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో దిగువ పేర్కొన్న కోర్సులలో కొన్ని సీట్లు మిగిలి ఉన్నందున వీటి భర్తీ నిమిత్తం తేదీ :06-11-2024న ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి క్యాంపస్‌లో స్పాట్ అడ్మిషన్స్ ద్వారా ప్రవేశాలు నిర్వహించబడతాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఎస్టీ, ఎస్సీ, బీసి, స్పోర్ట్స్, పిహెచ్‌సి, వారి యొక్క క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికేట్లు తనిఖీ చేయించుకొని నిర్ణీత ఫీజును చెల్లించి ప్రవేశం పొందవచ్చునని ప్రకటనలో తెలి పింది. ప్రాస్పెక్టస్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సిటీ.ఏసి,ఇన్‌లో పొందుపరిచారు.

సీట్లు మిగిలిన కోర్సుల వివరాలు :
ఎంఎ అనువర్తిత భాషాశాస్త్రం; బి.ఎఫ్.ఎ; ఎం.ఎఫ్.ఎ; ఎంఎ కర్ణాటక సంగీతం; ఎం.పి.ఎ నృత్యం; ఎం.పి.ఎ రంగస్థల కళలు; ఎం.పి.ఎ జానపద కళలు; పి.జి. డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు; డిప్లొమా ఇన్ జ్యోతిషం; సర్టిఫికెట్ ఇన్ జ్యోతిష్యం; పి.జి.డిప్లొమా ఇన్ యోగా; పి.జి.డిప్లొమా ఇన్ డిక్షనరీ మేకింగ్; పి.జి.డిప్లొమా ఇన్ తెలుగు లాంగ్వేజ్ టీచింగ్; డిప్లొమా ఇన్ లలిత సంగీతం; పి.జి.డిప్లొమా ఇన్ ఫిలిం డైరెక్షన్; డిప్లొమా ఇన్ పద్యనాటకం; డిప్లొమా ఇన్ మిమిక్రీ; డిప్లొమా ఇన్ ఇంద్రజాలం; బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ఇన్ విజువల్ కమ్యూనికేషన్; బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ఇన్ ఇంటీరియర్ డిజైన్; సర్టిఫికెట్ ఇన్ యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్; సర్టిఫికెట్ ఇన్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన విశ్వవిద్యాలయం సెల్ నంబరు 8520866582.

సుధాకర్‌కు డాక్టరేట్ ప్రధానం

హానర్ డాక్టరేట్స్ సంఘసేవ విభాగంలో డాక్టరేట్ అందుకుంటున్న గుమ్మడిదల సుధాకర్.

యూసుఫ్‌గూడ, నవంబర్ 4, ప్రభాతవార్త :
గాడ్‌సన్ హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్, గాడ్‌సన్ హోలీ థియోలాజికల్ అకాడమీ(అఫిలేటడ్ డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ, టెక్సాస్, యుఎస్‌ఏ, ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే 2024 మరియు హనరీ డాక్టరేట్స్ నిర్వహించారు. హానరీ డాక్టరేట్స్ సందర్భంగా సంఘసేవ విభాగంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డులను గుమ్మడిదల సుధాకర్‌కు అబ్దుల్ రహమాన్ చాన్సలర్, (జిఎస్‌హెచ్‌ఎస్‌టిఏ) బోర్డు చైర్మన్ నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ అడ్వైజర్ కమిటి డాకన్టర్ స్టీవెన్ రాజ్, వైస్ చాన్సలర్ జిఎస్‌హెచ్‌ఎస్‌టిఏ సినినటుడు డాక్టర్ బాబు మోహన్, ఆర్ దొరస్వామి రాజు చేతుల మీదుగా ఆవార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రసన్నకుమార్, డాక్టర్ శ్రీనువాసు బాబు, డాక్టర్ జార్జ్ బంగారి, డాక్టర్ అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉద్యాన రంగంలో ఉజ్వల భవిష్యత్తు

- ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

అత్తాపూర్ నవంబరు4, ప్రభాతవార్త : విద్యార్థులకు , నిపుణులకు ఉద్యాన రంగంలో భవిష్యత్తులో ఉజ్వల అవకాశాలు ఉన్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఉద్యానరంగం పై ఆయన మాట్లాడారు. కోవిడ్ అనంతరం మానవ శరీర ఇమ్యూనిటీని పెంచేందుకు ఉద్యాన ఉత్పత్తులే కీలకమని ఆయన తెలిపారు. ఇటీవల వివిధ అధ్యయన సంస్థలు ...సైతం ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే సరాసరిన రోజుకు 400 గ్రాములు పండ్లు, కూరగాయలు తీసుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఖనిజ లవణాలు, విటమిన్ లకు కూరగాయలు, పండ్లు పుష్కల వనరులను ఆయన తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం నేపథ్యంలో ఉద్యాన విద్యార్థులకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఉద్యాన విద్య పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యాన అధికారులుగా నియమితులవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్షల ఎకరాల పామ్ ఆయిల్ తోటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో నర్సరీలు, పామాయిల్ తోటల నిర్వహణ, అలాగే పామాయిల్ పరిశ్రమలు వందలాది ఉద్యాన విద్యార్థులను నియమించుకున్నట్లు తెలిపారు.

వాహనాదారులు ఇబ్బందులు పడుతున్న పట్టదా?

-ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

అత్తాపూర్ నవంబరు4, ప్రభాతవార్త : రోడ్డు గుంతలు పడి వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ....రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా నగర్ నుండి అరంఘర్ పోయే రైల్వే ట్రాక్ బ్రిడ్జి కింద గతంలో వర్షాలు పడి రోడ్డు పూర్తిగా గుంతలు పడడం జరిగిందని వాహనదారులు పోవాలంటే నానా ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. వాహనదారులు బాబుల్ రెడ్డి నగర్ నుండి అరంఘర్ చౌరస్తా పోయేవరకు ప్రతి రోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రోడ్డు గుంతలమయంతో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచి పోతున్నాయన్నారు. ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు రోజు ఇదే రోడ్డు గుంట వెళ్తుంటారని స్థానిక ఎమ్మెల్యే, మైలార్దేవపల్లి కార్పొరేటర్ ఇలాంటి సమస్యలు పట్టించుకునే దాఖలాలు కూడా లేవని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతలు పడ్డ రోడ్డును ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా వెంటనే మరమ్మతులు చేయాలని పేర్కొన్నారు.

పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై కారు బోల్తా

- భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త
విద్యుత్ స్తంభాన్ని ఢీకొని రాజేంద్రనగర్ పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. కారు రోడ్డుకు అడ్డంగా బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 4 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 43 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం కంటోన్మెంట్ 2వ వార్డు గన్ బజార్‌లో లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్ర ఖాజానాకు లూటీ చేసి అవినీతిని పెంచి పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అరుహ్లైన పేదలకు ప్రభుత్వ పథకాలను అందించాలని సిఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ తహశీల్దార్ పాండు నాయక్, కాంగ్రెస్ నాయకులు నరేశ్, శ్యామ్‌సన్ రాజు, యాదగిరి, రఫీక్, బాను, ఇస్మయిల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలి : కొంతం దీపిక

ఆదయ్య నగర్ గ్యాస్ మండిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,నవంబర్ 4 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని జిహెచ్ఎంసి లమండలి అధికారులకు డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సూచించారు. సోమవారం ఆదయ్య నగర్ గ్యాస్ మండి ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం ఆసీఫ్, అధికారులు నవీన్,లక్ష్మి నారాయణ, బిజెపి నాయకులు విశాల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ నగర్‌లో బిజెపి సభ్యత్వ కార్యక్రమం

మోండా డివిజన్‌లో బిజెపిని మరింత బలోపేతం చేయాలని కోరుతూ సోమవారం శివాజీ నగర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు బొమ్మ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో ఘనంగా సదర్ ఉత్సవాలు

సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 4, ప్రభాతవార్త

మూసాపేట్ డివిజన్ అవంతి నగర్ ఈస్ట్ దగ్గర సదర్ ఉత్సవాలు ఆదివారం రాత్రి కన్నులపండువగా జరిగాయి. ఈ ఉత్సవాలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య ఈతిథిగా విచ్చేసి, సదర్ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల ఐక్యమత్యాన్ని కొనియాడారు. సదర్ ఉత్సవాలు యాదవుల సంస్కృతికి ప్రతీకగా జరపుకుంటారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, సత్యనారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

కోటి దీపోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలంగౌడ్

కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా గాజులరామారంలో నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తారమ్మ టెంపుల్ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, అంజిరెడ్డి, బాలరాజు, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, పండితులు పాల్గొన్నారు.

ఘనంగా ఓపెన్ కరాటే ఛాంపియన్ పోటీలు

హైదరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త

జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 19వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ఘనంగా ముగిసింది.కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన 19వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ 2024 పోటీలు ఘన విజయం సాధించాయి. డాక్టర్ జీవిస్ గోపాల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ పోటీలకు దేశవ్యాప్తంగా దాదాపు 800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ అభినంద కుమార్ శావిలి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, మరియు రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మార్చ్ పాస్ట్ ప్రతి ఒక్కరి మనసులను తాకింది. సాయి చరణ్, హరినిలు గానం ప్రదర్శన ఇస్తే, శ్రీవల్లి మరియు వారి కళాభూమి గ్రూప్ డాన్స్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అలాగే, తమిళనాడుకు చెందిన ముత్తు దేవరాజ్ కరాటే కటా ప్రదర్శన ద్వారా తన నైపుణ్యంతో అందరిని ఆకర్షించారు. కరాటే క్రీడ శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో కీలకమని, పోటీలు యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తాయని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. పోటీల విజయవంతం వెనుక క్రీడాకారులు, కోచ్‌లు, సిబ్బంది సహకారం ప్రధాన కారణమని డాక్టర్ గోపాల రెడ్డి తెలిపారు.

కులగణన సర్వేలో కులంపేరు తప్పక నమోదు చేసుకోవాలి

-బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ, గుజ్జసత్యం తదితరులు

హైదరాబాద్, నవంబర్ 4,ప్రభాతవార్త:

కుల గణన కోసం ఇంటికి వచ్చే సిబ్బందికి సహకరించాలని... సిగ్గు పడకుండా తమ తమ కులాలను రికార్డులో నమోదు చేయించాలని సూచించారు. ఈ లెక్కల ద్వారానే రిజర్వేషన్లు పెరుగుతాయని... పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఈ కుల గణన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ కాచిగూడ లో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జసత్యంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల కుల గణన కోసం ప్రత్యేక (డెడికేటెడ్) కమిషన్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆర్ కృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై అప్పీల్ కు వెళ్లకుండా, ఆదేశాలను అమలు చేయడాన్ని ఆయన స్వాగతించారు. కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు దక్కుతాయని...అందుకోసం ఒక ప్రత్యేక కమిషన్ ఉంటేనే భవిష్యత్‌లో ఈరిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందన్నారు. తాను వేసిన పిటీషన్ పై హైకోర్టు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందని... ప్రత్యేక కమిషన్ ను ఈరోజే ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి ను కలిసి బీసీల తరుపున సన్మానించినట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు నీలం వెంకటేష్, నందగోపాల్, సత్యం, రామారావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు..

నిజాంపేట్, నవంబర్ 4, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సదర్ ఉత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యుత్ కాంతులు, డీజే సౌండ్‌తో దున్నపోతుల విన్యాసాలతో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు గత ప్రభుత్వంలో గుర్తించబడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో అధికారికంగా చేయడం యాదవులను గౌరవించిందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి భూపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా ఉన్న సదర్ ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, ఎన్ఎంసి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, నిర్వాహకులు కుమార్‌యాదవ్, సురేష్‌యాదవ్, రవీందర్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్‌యాదవ్, నాగరాజుయాదవ్, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుల సర్వేలకు ప్రజలందరూ సహకరించాలి

- బండ్లగూడ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, నవంబర్ 4 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో చేపడుతున్న కుల గణన కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కమీషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని షాదాన్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కుల గణన ఎన్యూమరేటర్ల శిక్షణా కార్యమంకు కమీషనర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను బండ్లగూడ కార్పోరేషన్‌లో వందశాతం పూర్తి చేసేందుకు ప్రత్యేక కసరత్తు చేస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేసే సమయంలో ఎలాంటి ప్రశ్నలు ఇంటి యజమానులను అడుగాలి? ఎలాంటి సమాధానాలు రాబట్టాలి? వంటి అన్ని అంశాలను కమీషనర్ వివరించారు. ఎన్యూమరేటర్లు ప్రశాంతంగా ఇంటి యజమానితో మాట్లాడాలని, పూర్తి వివరాలు రాబట్టేందుకు అనుసరించాల్సిన పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ మేనేజర్ మంజులత, టిపిఎస్ వాణి, ఆర్.ఐ కే.శివకుమార్, టిఎంసి ఎస్.శ్రీలత, ఎస్‌జిటి ఉపాధ్యాయులు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

బండ్లగూడ కార్పోరేషన్‌లోని షాదాన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ శరత్‌చంద్ర.

రాహుల్ గాంధీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

రాహుల్ గాంధీ ఏర్పాట్లపై కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 4 ప్రభాతవార్త: కులగణన సర్వే అంశంపై ఏఐసిసి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మంగళవారం నగరానికి విచ్చేస్తున్న సందర్భంగా ఆయనకు గణ స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ కాంగ్రెస్ ముఖ్య నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్, కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావ్, సురేందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, హరివర్ధన్ రెడ్డి, భూపతి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వేణు గోపాల్, సాయికుమార్, శ్రీనివాసన్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సంక్షేమ కోసం పోరాడేది తమ సంఘమే

సమావేశంలో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

సైఫాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త:

పద్మశాలీల, చేనేత, మరమగ్గాల సంరక్షణ కోసం పోరాడే సంఘమే తమ సంఘమని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నూతన అధ్యక్షుడు వల్లకటి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్‌బాపూజీ మార్గదర్శకత్వంలో, త్యాగాల తెలంగాణ స్ఫూర్తితో తమ సంఘం ఏర్పడిందని, సంఘాన్ని బలోపేతం చేయడం పద్మశాలీల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడంమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. పద్మశాలీల కోసం ప్రత్యేకంగా ఒక భవనాన్ని నిర్మించడం, రాజకీయ రంగంలో ముందుకు వెళ్ళెందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలలను అధిక సంఖ్యలో నిలబెట్టి గెలిపించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీని ప్రకటించారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు మేకల జయరామ్, ఎ.శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, వి.బాల్‌రాజ్, బూర మల్లేశం, బింగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నింటిని పూర్తి చేశాం : తలారి చంద్రశేఖర్

- ఒకటో వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పోరేటర్ చంద్రశేఖర్.

నార్సింగి, నవంబర్ 4 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపించానని ఒకటో వార్డు కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం సుబ్రహ్మణ్యం కాలనీలో రూ.18.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, మంచినీటి పైప్‌లైన్‌లు, హైమాస్ట్ లైట్లు, వీధి దీపాలు, స్మశాన వాటికలు, పార్కులు, జిమ్‌లు, కమ్యూనిటీ హాళ్లు ఇలా అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఎన్నికల వేళ ప్రజలు నాకు అండగా ఉండి నన్ను కార్పోరేటర్‌గా గెలిపించుకున్నారని, ఆ తరువాత నేను ప్రజలకు అండగా ఉండి వారి కాలనీలు, బస్తీలలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించడం జరిగిందని వివరించారు. ప్రజాసేవ చేయడంలో కలిగే సంతృప్తి అనంతమైందన్నారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజలకు సేవ చేస్తానని కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రమేష్, మహేష్, కొండల్‌రావ్, పద్మారెడ్డి, శ్రీకాంత్, ఫనికుమార్, కిషోర్, మురళీ, రాజేష్, సురేందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు



గన్‌ఫౌండ్రి డివిజన్‌లో బిజెపి సభ్యత్వ నమోదు అందచేస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు పాండు యాదవ్,కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా

గన్‌ఫౌండ్రి,నవంబర్ 4ప్రభాతవార్త:

బిజెపి అధిష్టానం పిలుపు మేరకు బిజెపి గొల్కొండ జిల్లా ఆద్వర్యంలో పెద్దఎత్తున్న బిజెపి సభ్యత్వ నమోదు జోరుగా చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్ అన్నారు.ఈ మేరకుగన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా సమక్షంలో చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని బిజెపి పార్టీలో కొత్తగా చేరిన వారికి పార్టీ సభ్యత్వ నమోదును అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రిడ్జ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:

మూసారంబాగ్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మూసారంబాగ్, అంబర్‌పేట్‌లను కలుపుతూ మూసీపై నిర్మిస్తున్న హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఆయన కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ నిర్మాణ పనుల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 220 మీటర్ల పొడవు, 29.5 మీటర్ల వెడల్పుతో 52 కోట్ల నిర్మాణ వ్యయంతో 2023లో మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదగా ప్రారంభమయిన మూసారంబాగ్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి అయితే ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్య పరిష్కారం అవుతుందని, అంతేకాకుండా ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ నార్త్‌జోన్ ప్రాజెక్ట్ విభాగ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోహిణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రేణుక, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగ అధికారులు రమేష్‌బాబు, ప్రశాంతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మూసారంబాగ్ హైలెవెల్ బ్రిడ్జ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారుమోగిన కూకట్‌పల్లి గ్రామం

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 4, ప్రభాతవార్త

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ గురుస్వామి 18వ పడి సందర్భంగా ప్రత్యేక పూజలు హరికృష్ణ 18సార్లు క్రమం తప్పకుండా రామ కృష్ణ గురుస్వామి చేతుల మీదుగా మాలధారణ చేసి 18వ సారి మాలధారణ వేసుకొని కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామివారి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన పూజారి యోగేశ్వర శర్మ కరకములతో మహాపడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. భజన కార్యక్రమం గర్రి రాజు గురుస్వామి ఆధ్వర్యంలో జరగగా సన్నిదాన స్వాములు రాహుల్ గురుస్వామి, క్రాంతి గతస్వామి, గురుచరణ్ కత్తిస్వామి, రాజు కన్నెస్వామి, తీగుల పాండు గురుస్వాములు అందరూ కలిసి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాములు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి పూజా, భజన కార్యక్రమాన్ని వీక్షించి, అనంతరం అల్పాహారాన్ని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న స్వాములు, భక్తులు

ఎస్.జె.డబ్ల్యు.హెచ్.ఆర్.సి రాష్ట్ర చైర్మన్‌గా డాక్టర్ లోయపల్లి నర్సింగరావు నియామకం

-అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్



ఉత్తర్వులు అందుకుంటున్న డా.కొప్పుల విజయ్ కుమార్

పేట్ బషీరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త

హైదరాబాద్ నగర పరిధిలోని కొంపల్లి కాస్ హోటల్లో సోమవారం సోషలల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా డాక్టర్ లోయపల్లి నర్సింగరావును అధికారికంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతఊూ ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షణ కోసం పని చేయాలన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం ప్రతి ఒక్కరూ సమానమే అన్నారు. కుల,మత, వర్గ,వర్ణ,లింగ, రాజకీయబేదం లేకుండా అందరూ సమానులే అని, రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం డాక్టర్ లోయపల్లి నర్సంగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో మానవ హక్కుల పరిరక్షణ కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తనవంతు ప్రయత్నంలో భాగంగా అహర్నిశలు కృషి చేస్తానని, రాజ్యాంగ బద్ధంగా, సంస్థ నియమ నిబంధనల ప్రకారం మానవ హక్కుల పరిరక్షణకై నిరంతరం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియన్ చైర్మన్ డాక్టర్ గంప హనుమాగౌడ్, సౌత్ ఇండియా వైస్ చైర్మన్ డాక్టర్ తిరుమలరావు, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ నోముల సంపత గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సేవాపతి, తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ కస్తూరి లక్ష్మారెడ్డి, హైదరాబాద్ సిటీ చైర్మన్ మారుపాక సతీష్ కుమార్, రాష్ట్ర డైరెక్టర్ మాలెపు నారాయణ, ఉత్తర తెలంగాణ ఇంచార్జి చైర్మన్ సాప పందరి వివిధ జిల్లాల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలు క్షేత్ర స్థాయిలోనే పరిష్కారం : మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్

చార్మినార్,నవంబరు 4 ప్రభాతవార్త : విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించనున్నట్లు టిజిఎస్‌పిడిసిఎల్ మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీ మీరాలం సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ఏడిఈ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారుల నుంచి విద్యుత్ సరఫరా అంతరాయాలు,అధిక బిల్లింగ్‌లకు సంబందించి ఆరు ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.ఈ సందర్భంగా మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అధిక విద్యుత్ బిల్లులకు సంబంధించి ఫిర్యాదులను ఇఆర్‌ఓ కార్యాలయానికి ప్రతిపాదనాలు పంపించి రెక్టిపై చేసి సమస్యను వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు.విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని విద్యుత్ సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని ఆయన తెలియజేశారు.కన్స్యుమర్‌కు సంబంధించిన ఏమైనా విద్యుత్ సమస్యలు,బిల్లింగ్ సమస్యలు,అధికారులు,సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తే సీజీఆర్‌ఎఫ్ కన్స్యూమర్ గ్రైవియన్సెస్ ది డ్రెస్సల్ ఫోరం కోర్టులో విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చునని, ఎటువంటి ఫీజు లేకుండానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ ఏఈ సత్యనారాయణ,చందూలాల్ బారాదరి ఏఈ షబ్బీర్ అహ్మద్,కిషన్‌బాగ్ ఇంఛార్జి ఏఈ శివ ప్రసాద్, మీరాలం సబ్ ఇంజనీరు బుచ్చిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.కాగా చార్మినార్ సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమంలో విద్యుత్ సమస్యలకు సంబంధించి ఆరు ఫిర్యాదులు వచ్చాయని చార్మినార్ ఏడిఈ మహ్మద్ మసూద్ తెలిపారు.విద్యుత్‌కు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఈలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని ఆయన తెలియజేశారు.

వినియోగదారుడు నుంచి ఫిర్యాదును స్వీకరిస్తున్న మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్

శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో సామూహిక కార్తీక మాస దీపోత్సవ వేడుకలు

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో సామూహిక కార్తీక మాస దీపోత్సవ వేడుకలు.

బేగంపేట నవంబరు 4,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో కార్తీక మాసంలో భాగంగా సోమవారం ఆలయంలో సామూహిక కార్తీక మాస దీపోత్సవ వేడుకలను ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.అన్నంతో అభిషేకం జరిగింది.రుద్రాభిషేకం నిర్వహించారు.ప్రతి రోజు సాయంత్రం గం 6లనుంచి గం 8లవరకు దేవాలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలను నిర్వహించారు. సాయంత్రం ప్రవచనాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆలయంలో దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు.

అక్రమ నిర్మాణ పనులను నిలిపివేయండి

అఫ్జల్‌గంజ్,నవంబర్ 4 ప్రభాతవార్త :

జాంబాగ్ డివిజన్ పరిధిలోని శంకర్ బాగ్ తుల్జా భవానీ ఆలయం వద్ద నిర్మిస్తున్న అక్రమ నిర్మాణా పనులను నిలిపివేయాలని గోషామహల్ నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు.రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్‌కు,ఇతర ఉన్నతాధికారులకు మెమోరాండం అందచేసినట్లు చెప్పారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తుల్జాభవానీ ఆలయం వద్ద దేవాదాయ శాఖ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఆలయాన్ని కాపాడే భాద్యత అందరిపై ఉందన్నారు.దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణా పనులను నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

IN THE COURT OF THE
I ADDITIONAL JUNIOR CIVIL
JUDGE MEDCHAL-MALKAJGIRI
DISTRICT AT: MALKAJGIRI
O.S. No. 1047 of 2024

Between: V. Bala Subramanyam & others. ...Plaintiff

AND

MRO & All concerned ....Defendants.

To,
All concerned

Please take notice that the above named plaintiffs were filed the above suit for declaration of legal heirs against defendant and all concerned and this for all concerned before this Hon'ble court, and the same is posted to 25-11-2024, if any person or persons having any objection for the above said case are hereby requested to appear in person or by pleader before this Hon'ble court on 25-11-2024 at 10-30 a.m. failing which the matter will be decided in your absence and decreed exparte.

// BY THE ORDER OF THE COURT //
G. SUDARSHAN
Advocate
H.No. 10--149/2/3, PVN Colony,
Malkajgiri, Hyderabad - 47.
9848487222

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
టెండర్ ప్రకటన ('ఇ'- ప్రొక్యూర్‌మెంట్ ద్వారా)

నిట్ నం.21/EE/GHMC/DIV-21/2024-25 తేదీ: 02.11.2024

పైన పేర్కొన్న నం. ప్రకారం (ఐటమ్ నం 01 నుండి 04) తేదీ: 02.11.2024 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా (04) పనుల కొరకు అంచనా ధర రూ.50.00 లక్షలతో టెండర్లు కోరబడుతున్నవి. బిడ్స్ విక్రయం : 05.11.2024న సా.4.00గం. నుండి ఆపై 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్‌పై తెరచి ఉంచబడినది. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ: 12.11.2024 సా.4.00గం. వద్ద. దాఖలు సమయానికి ఒక గంట ముందు బిడ్స్ యొక్క విక్రయం యొక్క ముగింపు ఉంటుంది. తదుపరి వివరాలు వెబ్‌సైట్ https://tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, SLP జోన్-GHMC.

DIPR.NO.6168-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 04.11.2024

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

: జోనల్ కమిషనర్ వెంకన్న

ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ వెంకన్న తదితరులు

మలక్ పేటనవంబర్ 4, (ప్రభాతవార్త): సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీ హెచ్ యం సీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు . జోనల్ కమిషనర్ వెంకన్న పర్యవేక్షణలో సోమవారం జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై 3 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ...ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమకు అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాలకే పరిష్కరిస్తున్నామన్నారు. బస్తీ, కాలనీ వాసులు స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో యూ బీ డీ డిప్యూటీ డైరెక్టర్ అమీనా బీ, ఏ యం సీ రాజారావు, ఎలక్ట్రికల్ డీ ఈ సత్యనారాయణ రెడ్డి , బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం అమానుషం

- మాజీ మంత్రి హరీష్ రావు

మల్కాజిగిరి నవంబర్4,(ప్రభాతవార్త) : మాజీ సర్పంచులు గ్రామాలలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు బిల్లులు చెల్లించాలని ఆందోళన చేపట్టడంతో వారిని అక్రమంగా అరెస్టులు చేయడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. మాజీ సర్పంచ్ ల అక్రమ అరెస్టు ఖండిస్తూ ఆందోళన చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావును తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టును ఖండిస్తూ మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ నిరసనలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నీలం సతీష్ జనార్దన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఉజ్జయిని మహాకాళేశ్వర స్వామి అలంకరణలో ఉమామహేశ్వర స్వామి

మల్కాజిగిరి నవంబర్4, (ప్రభాతవార్త) : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో కార్తీక సోమవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం మల్కాజిగిరి, గౌతమ్ నగర్ మిర్జాలగూడ మోలాలి ఆర్టీసీ కాలనీ పివి ఆర్ నగర్ , మల్లికార్జున్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాణి నగర్ లోని శ్రీ విజయ వినాయక స్వామి ఆలయంలో ఉమా మహేశ్వర స్వామికి ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం అర్చనలు నిర్వహించారు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులతో పూజలు చేయించారు సోమవారం స్వామి వారికి శ్రీ ఉజ్జయిని మహాకాళేశ్వర స్వామి అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో. భక్తులకు ఆలయ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు .

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఆజం అలీ

అలీని సన్మానిస్తున్న భూమేష్ ,తీగలా అజిత్ రెడ్డి తదితరులు

మలక్ నవంబర్,4 ప్రభాతవార్త : బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఆజం అలీ పేర్కొన్నారు. అజం పురా లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తోందని . అంతకుముందు పలువురు నాయకులు కార్యకర్తలు ఆయనకు పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మలక్ పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ తీగల అజిత్, ప్రధాన కార్యదర్శి లాయక్ అలీ , మాజీ కార్పొరేటర్ తీగల సునారిత రెడ్డి , డివిజన్ అధ్యక్షులు కామేష్, , శ్రీనివాస్,మారుతి నాయకులు గౌర శశిధర్ అభిషేకం, తటవర్తి శ్రీనివాస్, తెల్ల మహేష్ కుమార్ , రాజు తదితరులు పాల్గొన్నారు

కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి కొండకు వినతి

ఎల్.బి.నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ స్టేట్ కాపు జాయింట్ యాక్షన్ కమిటీ ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ బి.విజయరంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర అడవులు పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖమురళిని కలిసి తెలంగాణ రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ గురించి చర్చించి కాపు నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కాపు కార్పొరేషన్ విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాపు జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఎం. ఏసుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ ఆకుల వెంకటరమణమూర్తి, అడప ఉదయభాస్కరరావు, కర్ణ మురళీకృష్ణ, ప్రభావతి, సత్యనారాయణ, దుర్గారావు, ఉమామహేశ్వరరావు, దంతు నాగేశ్వరావు, అల్లం నాగేశ్వరరావు, దివాకర్‌రావు, రామ్మూర్తినాయుడు, కాపు నాయకులు పాల్గొన్నారు.

శివసాయినగర్‌లో ఘనంగా కార్తీక మాస పూజలు

సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్‌లోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో కార్తీక మాస పూజలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మీర్‌పేట్ శ్రీ గాయత్రీ సేవా సంఘం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం, రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా కార్తీక మాస పూజల సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి ఆలయంలో ధ్వజ స్థంభం వద్ద ఆకాశ దీపం వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంవి కృష్ణారావు, సంతోష్‌రెడ్డి, అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

నాచారం వరద నాలాపై యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

-పట్టించుకోని హైడ్రా, టౌన్‌ప్లానింగ్ అధికారులు

-చైన్‌మెన్ల చేతివాటంతోనే నాలాల వెంబడి అక్రమ నిర్మాణాలు

న్యూ అంబేద్కర్ నగర్ నాలాపై అక్రమంగా కొత్త భవనాన్ని నిర్మాణం చేపడుతున్న దృశ్యం

నాచారం, నవంబర్ 4 ప్రభాతవార్త: కాప్రాసర్కిల్ పరిధిలోని నాచారం డివిజన్‌లో యదేచ్ఛగా నాలాపై అక్రమ నిర్మాణాలు చేపడుడుతన్నప్పటికి టౌన్‌ప్లానింగ్ అధికారులు గాని హైడ్రా అధికారులు గాని పట్టించుకోవడంలేదు. అనుమతి లేని అక్రమ నిర్మాణాలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని జనం వాపోతున్నారు. టౌన్‌ప్లానింగ్ చైన్‌మెన్ల చేతివాటం కారణంగా నాచారం, మల్లాపూర్ డివిజన్లలో బహూళ అంతస్తు అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీంతో జీహెచ్‌ఎంసీకి రావలసిన ఆదాయానికి గండిపడుతుంది. గతంలో వర్షం కారణంగా పటేల్‌కుంట చెరువు నుంచి నాచారం హెచ్‌ఎంటీ పెద్ద చెరువులోకి వెళ్లే నాలా నీరు ఇండ్లలోకి రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. గత రెండు సంత్సరాల క్రితం నాచారం లోని నాలాపరివాహక ప్రాంతాలైన న్యూ అంబేద్కర్‌నగర్, వీరారెడ్డినగర్, ఎర్రగుంట, ఎరుకల బస్తీ, శ్రీరాంనగర్, కార్తికేయనగర్ తధితర ప్రాంతాలు భారీ వర్షం కారణంగా నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ సమస్యకు మూల కారణం నాలా కుచించుకుపోవడమే కారణమని అధికారులు తేల్చారు. కాని నేటికి అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నా వాటిని అరికట్టడంలో పూర్తిగా అధికారులు విఫలమౌతున్నారని స్థానికులు చెబుతున్నారు. పటేల్‌కుంట చెరువు నుంచి నాచారం హెచ్‌ఎంటీ పెద్ద చెరువు వరకు వరద నాలా పరివాహకప్రాంతాలు నీట మునిగి ఇండ్లలోకి నీరు వచ్చిన విషయం తెలిసిందే.ఇంత జరుగుతున్నా నాలాపై నిర్మిస్తున్న కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని చెప్పాలి. గతంలో ఈ నాలా 80 ఫీట్ల వెడల్పు వరకు ఉండేదని నేడు అది 25 నుంచి 30ఫీట్ల వరకు కుచించుకుపోయిందని వరదబాధితులు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై మరో సారి హైడ్రా కమీషనర్ రంగనాథ్‌ను కలువనున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

తప్పుడు డాక్యుమెంట్స్‌తో ఎన్టీఆర్‌నగర్ స్థలంలో చోరపడిన వారిపై డిజిపికి ఫిర్యాదు

-ఎల్బీనగర్ పోలీసులు కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపణ



వివరాలు వెల్లడిస్తున్న రామచంద్రరావు, ఇస్మాయిల్

ఎల్.బి.నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ సర్వేనెంబర్ 9/1లో ఉన్న స్థలంలో పీవీ. హనుమంతరావు ప్యామిలీ నుండి సయ్యద్ అబ్దుల్ ఖాదర్ 1981లో 2 ఏకరాల స్థలం కొనుగోలు చేసి అప్పటి నుండి కబ్జలో ఉన్నరని ఇప్పుడు కొంతమంది తప్పుడు డ్యాక్యుమెంట్లు సృష్టించి ఉన్న స్థలం కబ్జా చేయాలని చూస్తున్నారని ఈ విషయంపై డీపీజీకి ఫిర్యాదు చేస్తామని బాధితుల తరపున రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పొగాకు రామచంద్రరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ తెలిపారు. ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్టీఆర్‌నగర్లో ఉన్న స్థలంలో అమృతనగర్‌కాలనీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తప్పుడు సర్వేనెంబర్ డాక్యుమెంట్స్ సృష్టించి అక్రమంగా చొరబడి స్థలం కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకపోగా కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారని స్థలం వద్దకు రావద్దని మమ్మల్ని హెచ్చరిస్తున్నారని తెలిపారు. నిజాలను గుర్తించి మా స్థలంలో అక్రమంగా ప్రవేశించిన వారిపై పోలీసులు క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ స్థలం కబ్జ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి నిజాలను గుర్తించి తమ భూమిలోకి అక్రమంగా బొరబడిన అమృతనగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేన్ వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోరబోయిన యాదగిరి, బాధితులు సయ్యద్‌అజీపాషా, మహ్మద్‌అజిముద్దిన్, రామకృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

కార్తికేయనగర్ స్ట్రీట్ నెం.10లో ఇష్టానుసారంగా వేసిన రోడ్డు

-అధికారులపై మండిపడ్డ స్థానికులు

నాచారం, నవంబర్ 4 ప్రభాతవార్త: కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు వేసిన రోడ్డు తమకు తీవ్రమైన అసౌకర్యంగా ఉందని ఆరోపిస్తూ రోడ్డు వద్ద సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులు, కాంట్రాక్టర్ పై తీవ్ర ఆగ్రహం వ్యకం చేశారు. ఎక్కడైనా రోడ్డును ఉన్న రోడ్డుకు పైకి వేయాలి కాని వారు ఉన్న రోడ్డును తొలగించి ఐదుఫీట్ల లోతుకు తవ్వి కిందకు వేయడంతో వర్షపు నీరు ఎలా వెళ్లుతుందని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇండ్లలోకి వెళ్లాలంటే భారీగా ర్యాంపులు వేసుకున్నా వెళ్లలేని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు కిందకు ఇండ్లు పైకి ఉండటంతో కార్లు, ద్వీచక్ర వాహనాలు వెళ్లాలంటే ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యకం చేశారు.నాచారం డివిజన్ పరిధిలోని కార్తికేయనగర్ స్ట్రీట్ నెం.10లో ఇటీవల వేసిన సీసీ రోడ్డు వివాదానికి తావిస్తుంది. ప్రజలకు సౌకర్యంగా వేయాల్సిన రోడ్డు తమకు తోచిన విధంగా కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులు ఇష్టానుసారంగా వేయడమేమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్‌రావు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు రాగిరి మెహన్‌రెడ్డి,డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, ప్రశాంత్ కుటీర్ నివాసులు వెంకటేష్, ఎస్.ఎస్.మారుతి నిలయం ప్రసాద్, చంద్రశేకర్, దత్తారెడ్డి, రుత్విక్ శర్మ, శ్రీహరి, వెంకటరమణతో పాటు పలువురు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలపై అంతా కుమ్మక్కు : చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉద్యోగనగర్ కమాన్ నుండి నాదర్‌గుల్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా అక్రమ నిర్మాణాలు ఇబ్బడిముడిగా జరుగుతూ ప్రభుత్వాదాయానికి గండిపడుతున్నా పాలకవర్గం ఎందుకు స్పందించడం లేదని కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం నాదర్‌గుల్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పాలకవర్గ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడంగ్‌పేట్ నుండి నాదర్‌గుల్ వరకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా సెల్లార్లతో జి ప్లస్ 4 భవనాలు యధేచ్ఛగా కడుతున్న విషయమై తాము గతంలో రెండు పర్యాయాలు కార్పొరేషన్‌కు ఫిర్యాదు చేశామని వెల్లడించారు. అయినప్పటికీ కమీషనర్ గానీ మరెవరు గానీ స్పందించక ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ పార్టీ ఆ పార్టీ అని కాకుండా అన్ని పార్టీలకు చెందిన కారొ ్పరేటర్లు, కార్పొరేషన్ మేయర్, కమీషనర్, టిపిఓలు కుమ్మక్కై ఞ లక్షలాది రూపాయలు వసూలు చేయడం వల్లే అక్రమ నిర్మాణాలు నిరాటంకంగా సాగుతున్నాయని ఆయన ఆరోపించారు. అందు వల్లే అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు. డివిజన్లల్లో పేద, మధ్యతరగతి ప్రజలు టిపాస్ అనుమతులు తీసుకొని ఇళ్ళను నిర్మించుకుంటే ప్రధాన రహదారులకు ఇరువైపులా మాత్రం బడాబాబులు ఇక్కడి ప్రజాప్రతి నిధులు, అధికారుల అండదండలతో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని ఆయన వివరించారు. అసలు బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో పాలకవర్గం పని చేస్తుందా అనేది అక్రమ నిర్మాణాల తీరు చూస్తుంటే అర్థం అవుతుందని ఆయన అన్నారు. కార్పొరేషన్‌లో కేవలం జనరల్ ఫండ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పనుల ప్రారంభోత్సవంలో మాత్రమే పాలకవర్గం శ్రద్ధ చూపుతున్నదని ఆయన ఎద్దేవా చేశారు. అక్రమ నిర్మాణాలపై తాము చేస్తున్న ఆరోపణలకు కార్పొరేషన్ ప్రజాప్రతి నిధులు, అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అంతా కుమ్మక్కైనారని భావించాల్సి వసు ్తందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శివారెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, గడ్డం శశివర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షిర్డీనగర్‌లో సిసి రోడ్లు వేయాలని జోనల్ కమిషనర్‌కు వినతి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్, కాలనీవాసులు

హయత్‌నగర్, నవంబరు 4 ప్రభాతవార్త: హయత్‌నగర్ డివిజన్ పరిధి షిర్డీనగర్‌లో సీసీరోడ్లు లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వెంటనే సీసీరోడ్లు వేయాలని కోరుతూ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... కాలనీలో రోడ్లు గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వర్షాలు పడితే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని తెలిపారు. డివిజన్‌లోని ఇతర కాలనీల్లో కూడా సీసీరోడ్లు వేయాలని విన్నవించారు. అనంతరం వెంకటేశ్వర కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. పైప్‌లైన్ లెవెల్స్ సరిగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని జలమండలి ఏఈ వాహిత్‌తో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సభ్యులు ఉపేందర్‌రెడ్డి, నరసింహా, వీరబాబు, రామకృష్ణ, ప్రవీణ్‌రెడ్డి, యుగేందర్ పాల్గొన్నారు.

భాస్కర్ కుటుంబ సభ్యులకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శ

ఉప్పల్, నవంబరు 4 ప్రభాతవార్త : హబ్సిగూడ మహేశ్వరినగర్‌లో నివాసం ఉంటున్న పారిశ్రామికవేత్త భాస్కర్ తండ్రి వెంకటేశం మరణించడంతో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సోమవారం ఆయన ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తోపాటు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, బిజెపి డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, ఎన్.సుమన్‌రావు, ఆనం రాఘవరెడ్డి తదితరులు భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి: బద్దం

ఎల్.బి.నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త: డివిజన్ పరిది లోని అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలని గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్ధం ప్రేమ మహేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీ లలో వీధిదీపాలు, రోడ్లు, శ్రీకృష్ణనగర్ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. డివిజన్ సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఘనంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

స్వామి వారి వార్షికోత్సవ వేడుకలలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు.

వనస్థలిపురంనవంబర్.4.ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి. నగర్ డివిజన్‌లోని పద్మావతి కాలనిలో గల శ్రీ పద్మావతీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి,విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి,శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ మహాగణపతి స్వామి వార్ల ఆలయ 12 వార్షికోత్సవ వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్. యన్.మూర్తి, రాజు గౌడ్,కిషన్ ,రామయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలి : సుజాత నాయక్

హనుమాన్ నగర్ త్వరలో నిర్మించనున్న బి.టి.రోడ్డు ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్.

వనస్థలిపురం. నవంబర్.4.ప్రభాతవార్త : హస్తినాపురం డివిజన్లోని హనుమాన్ నగర్ లో 80 లక్షల రూపాయల తో నిర్మించనున్న బి.టి. రోడ్డు ను స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. త్వరతగతిన పూర్తి చేసి ,కాలనీ వాసులు అందుబాటులో కి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. మల్లికార్జున గౌడ్,వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కాలనీ ప్రతినిధులు కృష్ణా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి ,గంధం శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఉపయోగపడుతుంది : చిలుక

కరాటే పోటీలను ప్రారంభిస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త: ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో డీజే స్పోర్ట్స్ హబ్‌లో నిర్వహించిన కరాటే శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య కరాటే పోటీలు జరిగాయి. కరాటే పోటీలలో విజయం సాధించిన పల్లవికి ప్రథమ బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, నిర్వాహకులు శ్రీకాంత్, అరవింద్, కరాటే శిక్షకులు మహేష్, రాము, శివ, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త: బ్యాడ్మింటన్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో అండర్ 11, 13 సింగిల్స్ డబుల్స్ విభాగంలో నిర్వహించే పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 ,15,16 తేదీల్లో ఆర్3 బ్యాడ్మింటన్ అకాడమీ నాగోల్‌లో ఈ పోటీలు జరుగుతాయని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు రూ.1.50లక్షల చెక్కును బహుమతిగా అందజేస్తామన్నారు.కార్యక్రమంలో వికాస్, హర్ష యాదవ్, నాగరాజు,రమేశ్ పిల్లలమర్రి పాల్గొన్నారు.

ఉప్పల్ సర్కిల్‌లో సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం



ఉప్పల్ సర్కిల్‌లో సమగ్ర కుటుంబ సర్వే మెటీరియల్ సరఫరా చేస్తున్న అధికారులు దృశ్యం.

ఉప్పల్, నవంబరు 4 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్‌లో సమగ్ర కుటుంబ సర్వేకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్‌లలో మొత్తం 637 ఎన్యుమరేటర్లు, 67 మంది సూపర్‌వైజర్లు నియమించినట్లు డిప్యూటి కమిషనర్ అంజనేయులు తెలిపారు. సూపర్‌వైజర్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులతోపాటు, మున్సిపల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.ఎన్యుమరేటర్లుగా ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఎంటమాలజీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉంటారని తెలిపారు. మొత్తం 15 రోజులలో ఇంటింటికి తిరిగి సమగ్ర కుటుంబ సర్వే చేయాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఎన్యుమరేటర్లుగా పనిచేసిన వారికి రూ.పది వేలు చెల్లిస్తారని తెలిపారు. ఈనెల 6వ తేదిన లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, ఇప్పటికే సిబ్బందికి ట్రైనింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. సిబ్బందికి మెటిరియల్ అందజేశామని, ఇంటింటికి తిరిగి ఇంటి నెంబర్లు చూసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు సిబ్బంది ఇంటికి వచ్చిన సమయంలో ఆధార్ కార్డు నెంబర్ ఇవ్వాలని కమిషనర్ సూచించారు. ఇంటికి సంబంధించిన ఇతర పత్రాలు ఏమి తీసుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు.

వైకుంఠదామం పనులు వేగవంతం చేయాలి : బన్నాల గీత

చిలుకానగర్‌లో వైకుంఠదామం పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, నవంబరు 4 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో చేపడుతున్న వైకుంఠదామం పనులను వేగవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్‌లో రూ.3 కోట్లతో చేపట్టిన వైకుంఠదామం పనులను మున్సిపల్ డిఇ వినీల్‌కుమార్‌గౌడ్, ఎఇ వినీత్‌రావు తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ చిలుకానగర్ జనరల్ స్మశానవాటికలో నిర్మిస్తున్న వైకుంఠదామంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు త్వరగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిధులు విడుదల చేసిన మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల్‌లోనే మాడల్‌గా ఈ వైకుంఠదామాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నేతలు ఏదుల కొండల్‌రెడ్డి, కొక్కొండ జగన్, బాలకృష్ణగౌడ్, అశోక్‌చారి, బొల్లం లక్ష్మన్, కేదార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పార్కింగ్ కొనసాగించాలని మెట్రో ప్రయాణికుల ధర్నా

మెట్రో పార్కింగ్ ఎత్తి వేయాలని ధర్నా నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు, ప్రయాణికులు

ఉప్పల్, నవంబరు 4 ప్రభాతవార్త : నాగోల్ మెట్రో స్టేషన్‌లో ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రయాణికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రయాణికులు, డివైఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ నాగోల్ మెట్రో స్టేషన్‌లో ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించాలని, కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని ఉచితంగా తీసుకున్న ఎల్అండ్‌టి సంస్థ ప్రయాణికుల నుంచి పార్కింగ్ ఫీజులు వసూలు చేయడం సబబు కాదన్నారు. డబ్బులు చెల్లించిన వాహనాలకు కూడా తగు రక్షణ లేదని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, రద్దీకి తగినట్లు టాయిలెట్లు, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు వచ్చి సముదాయించడంతో ప్రయాణికులు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రయాణికులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో యెల్మేటి పూజలు

ఈశ్వరాభిషేకం చేసిన యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో వెంకటాపూర్, కొత్తపేట్ సరిహద్దుల్లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో టిపిసిసి కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యెల్మేటి అమరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్తీక మాసం సందర్భంగా శివ లింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సిల్వేరి సాంబశివ, ఉపాధ్యక్షులు జిట్టరాజు, తొట్ల శ్రీనివాస్, కోలేటి నర్సింహారావు, కొమ్ము మల్లేష్, కిరణ్‌కుమార్, దేవేందర్, శంకర్, ఆలయ పూజారి సంజీవ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కాలనీల్లో యుజిడి పనులకు శ్రీకారం

యుజిడి పనులు ప్రారంభించిన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20వ డివిజన్ శ్రీలక్ష్మీనగర్, 30వ డివిజన్ వెంకటేశ్వరకాలనీల్లో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి యుజిడి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలవాసులు పాల్గొన్నారు.

రోబో కప్ విజేతకు సత్కారం

ఎల్.బి.నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త: ఆసియా పసిపిక్ రోబో కప్‌లో ఇండియా నుంచి 3 స్థానం కైవసం చేసుకున్న విశ్వక్ సాయిని మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యంలో సత్కరించారు. అక్టోబర్‌లో చైనాలో జరిగిన రోబో కప్ పోటీలలో 25 దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో భారతదేశ నుంచి పాల్గొన్న విశ్వక్‌సాయి 3స్థానంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ సాధించాడు. భారత్ తరపున పోటీలో పాల్గొన్న విశ్వక్ సాయికి దాతల సహకారంతో మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్‌గుప్తా తెలిపారు. రోబో కప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించిన సందర్భంగా విశ్వక్‌సాయిని ఆదివారం ఫిలిం బోర్డు సభ్యుడు మొగుళ్ళపల్లి ఉపేందర్‌గుప్తా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వక్ సాయి తల్లి మాలతి పాల్గొన్నారు

మీర్‌పేట్ నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ సందర్భంగా విద్యార్థులు గౌరవ వందనం స్వీకరిస్తున్న డిజిఎం గోపాల్‌రెడ్డి, ఎజిఎం రవీంద్రబాబు, ఎస్ఐ సుధాకర్, ప్రిన్సిపాల్ బాబ్జీ తదితరులు (సరూర్‌నగర్, ప్రభాతవార్త)